

19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

నేటి దినపత్రిక

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

సోమవారం27 అక్టోబర్ 2025 : పేజీలు 10


# లక్కీ కిక్కు ఎవరికో...!

- నేడు మద్యం షాపులకు లక్కీడ్రా
- ఆతృతగా ఎదురుచూస్తున్న దరఖాస్తుదారులు
- లక్కీడ్రా కోసం శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్ హాల్లో ఏర్పాట్లు
- డ్రాను ప్రారంభించనున్న కలెక్టర్ సి నారాయణరెడ్డి
- లక్కీ డిప్ ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు
- దరఖాస్తులు తగ్గిన ఖజానా గలగల
- జిల్లాలో 16 ,381 దరఖాస్తుల ద్వారా రూ 491.43 కోట్ల ఆదాయం
- రూ. 3 లక్షల దరఖాస్తు ఫీజుతో సిండికేట్గా మారిన ఆశావాహులు

రంగారెడ్డి జిల్లా...

| ఎక్సైజ్ సూపరిండెంట్ | మద్యం షాపులు | వచ్చిన దరఖాస్తులు | పురుషులు | మహిళలు |
|---|---|---|---|---|
| శంషాబాద్ | 111 | 8,536 | 7,185 | 1,351 |
| సరూర్‌నగర్ | 138 | 7,845 | 6,113 | 1,732 |
| మొత్తం | 249 | 16,381 | 13,298 | 3,083 |



డ్రా నిర్వహించే శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్ హాల్

2 లో

అదృష్టం వరించేది ఎవరికో..!?

- 1,808 దరఖాస్తులకు రూ 54.24 కోట్ల ఆదాయం
- వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్‌లో నేడు 59 మద్యం షాపులకు లక్కీడ్రా
- కలెక్టర్ సమక్షంలో డ్రా తీసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



# చినుకు పడితే చిత్తడే...

- ప్రమాదకరంగా రోడ్డు గుంతలు..
- కంకల్ - అంగడి చిట్టంపల్లి రోడ్డుకు మోక్షం ఎన్నడు ?

**పూడూర్ మేజర్ న్యూస్ అక్టోబర్ (26):** వర్షం చినుకు పడితే చాలు రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుకున్నామని బిజెపి జిల్లా ఐటీ ఇన్చార్జి,మై భారత్ కన్వీనర్ రవీందర్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కంకల్ నుండి అంగడిచిట్టంపల్లి గేటు వరకు ఆర్ అండ్ బి రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదాలకు మిగతా 3లో

# ప్రజాస్వామ్య ప్రభుత్వంలో కానిదనేది లేదు

- ప్రజల అవసరాలను పార్టీలకు అంటగట్టవద్దు
- రూ.5.50 కోట్ల పాల్టీ పన్ను బకాయిల రద్దు
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 26):**

2 లో

# ప్రతి మనిషికి నడక అవసరం

- ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటేనే జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి
- ట్రయల్ రన్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





ట్రయల్‌రన్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



ట్రయల్ రన్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, డిఎఫ్ఓ

**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26):** ప్రతి మనిషి ఆరోగ్యాంగా ఉంటేనే జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం ఉదయం అనంతగిరిలో మిగతా 3లో

# పేద కుటుంబానికి అండగా : రాజు నాయక్



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): నేనున్నానంటూ పేద ప్రజలకు ఏదో రకంగా నిత్యం తన సహాయ సహకారాలు అందిస్తున్న నంది వనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ వర్త్యావత్ రాజు నాయక్ గ్రామంలోని ఓ పేద కుటుంబానికి ఆదివారం ఆర్థిక సాయం అందించారు. నందివనపర్తి గ్రామానికి చెందిన ముచ్చర్ల సంతోష్ ఇంటి నిర్మాణం కోసం ఇబ్బంది పడుతున్నాడని స్థానికుల ద్వారా తెలుసుకొని, సంతోష్ కు 10 వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మానవతా దృక్పథంతో సామాజిక బాధ్యతగా, ఈ సాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షుడు మూలి వెంకటయ్య, గ్రామస్థులు ముచ్చర్ల యాదయ్య,కొంగరి బిక్షపతి, మూలి ఎలీషా,యంజాల ఈశ్వరయ్య,ముచ్చర్ల ఈశ్వరయ్య,లక్ష్మయ్య, ప్రకాష్, వినోద్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య ప్రభుత్వంలో కానిదనేది లేదు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 26): ప్రజాస్వామ్య ప్రభుత్వంలో చిత్తశుద్ధితో పనిచేస్తే సాధ్యం కానిపని అంటూ ఏదీ ఉండదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశ ంలో ఆయన మాట్లాడారు. షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో ఉన్న 118 మంది పౌల్ట్రీ రైతులకు గత ప్రభుత్వ హయాంలో విధించిన మున్సిపల్ పన్నులు రూ.5 కోట్ల 50 లక్షల 9వేల 434ను ఎత్తివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రైతులు ఆనందంతో పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఈ సందర్భంగా గత ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇచ్చిన హామీని నెరవేర్చడంపై వారు ఆయనను ప్రత్యేకంగా సన్మానించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ 5 కోట్లకు పైగా పన్నులను రద్దు చేయడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్కతో పాటుగా మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ టికె శ్రీదే విలకు ఎమ్మెల్యే దన్యవాదాలు తెలిపారు. వ్యవసాయానికి అనుసందానంగా ఉన్న పౌల్ట్రీల విషయంలో పౌల్ట్రీ రైతులు ఎన్నో ఆర్దిక ఒడిదుడుకులను ఎదుర్కోంటారన్నారు. స్వయం శక్తితో ఉపాధి అవకాశాలను ఎంచుకుని జీవితం కొనసాగిస్తున్న పౌల్ట్రీ రైతులపై గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ శాఖ పన్నులను విదించిందన్నారు. చటాన్‌పల్లి పరిధిలోని బీవిరావునగర్‌ను మున్సిపాలిటీలో కలపడంతో మున్సిపల్ శాఖ అక్కడి పౌల్ట్రీ రైతులపై పన్నుల బారం మోపిందన్నారు. నాటి నుండి పౌల్ట్రీ రైతులకు మున్సిపల్ నుండి నోటీసులు రావడం దానిని వ్యతిరేఖిస్తూ వారు కోర్టులను ఆశ్రయించడం వంటి ఘటనలు జరిగాయయన్నారు. వాస్తవంగా పౌల్ట్రీ రైతులు పన్నులు కట్టలేని పరిస్తితిలో ఉన్నారన్నారు. మున్సిపల్ శాఖ పౌల్ట్రీ రైతులపై విదించిన పన్నులను రద్దుచేయాలని గత పాలకులను ఆశ్రయిస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరకద ని తప్పించుకునే దోరణి అవలంబించారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలిగినపుడు మనస్పూర్తిగా దాని పరిష్కారం కోసం కృషిచేసినపుడు మాత్రమే విజయం సాదిస్తామన్నారు. గతంలో రాజకీయ నాయకులు చాలామంది ప్రజా సమస్యలను గాలికొదిలేసి రాజకీయ అరాచకాలకు పాల్పడ్డారన్నారు. అవకాశం వచ్చినప్పుడు ప్రజలకు సేవ చేయాలే కాని వారి అవసరాలను ఆసరాగా చేసుకుని రాజకీయం చేయవద్దని హితవు పలికారు.

**20 రోజుల్లో చటాన్‌పల్లి ఆర్‌వోబి పనులు ...**

మరో 20 రోజుల్లో చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు ప్రారంభ కాబోతున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. రూ.194 కోట్ల నిధులతో నిర్మాణమయ్యే ఈ ఆర్‌ఓబి ద్వారా నష్టపోయే వారి కోసం రూ. 34 కోట్ల నష్టపరిహారం అందించనున్నామని తెలిపారు. అంతేకాకుండా చటాన్‌పల్లిలో పలు అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా రూ.50 లక్షల నిధులను అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షులు బాల్‌రాజ్‌గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, రఘునాయక్, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, ముబారక్, శ్రీనునాయక్, లింగారెడ్డి గూడ అశోక్, పౌల్ట్రీ రైతులు పాల్గొన్నారు.

# దోస్త్ కుటుంబానికి తోడ్పాటు



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన పంది శ్రీధర్ రోడ్డు ప్రమాదంలోగత నెల రోజుల క్రితం మరణించాడు. ఆదివారం రోజు శ్రీధర్ తో పదవ తరగతి వరకు చదువుకున్న తన స్నేహితులు టెన్త్ బ్యాచ్ ( 2015 - 16 ) శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదారుస్తూ ధైర్యం చెప్పారు. తమ మంచి స్నేహితున్ని కోల్పోవడం జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన చెందారు. శ్రీధర్ లేకపోవడం కుటుంబానికి తీరని లోటని, తమ స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ప్రస్తుతానికి చిరు సహాయకంగా కుటుంబ సభ్యులకు 15 వేల రూపాయలు అందించామని, భవిష్యత్తులో క్లాస్మెంట్ కుటుంబానికి అండగా ఉంటామని, పిల్లల చదువు విషయంలో తమ తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు.

# లక్కు కిక్కు ఎవరికో...!




రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26) : ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్నవారిలో ఉత్కంఠ నెలకొంది. కిక్కు, లక్కు తమను వరిస్తుందా లేదా అని నేడు తీసే లాటరీపై గంపెడాశలతో ఎదురుచూస్తున్నారు. దరఖాస్తుల స్వీకరణ ముగియడంతో టెండర్ దారుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ సారి లక్ష్మి కటాక్షం ఎవరిని వరించబోతుందోనన్న ఆసక్తి ప్రతి ఒక్కరిలో కనిపిస్తోంది. కొత్తగా టెండర్ వేసిన వారు మొదటి అవకాశంపై ఆశలు పెటుకుంటున్నారు. డ్రాను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎక్సైజ్‌శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సారి ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాకపోవడంతో ఎక్సైజ్ శాఖ అంచనాలు తలకిందులయ్యాయి. గత సీజన్‌లో భారీ పోటీ, అధిక దరఖాస్తులతో జిల్లాలో టెండర్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. గత మద్యం పాలసీలో శంషాబాద్ సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ పరిధిలో మొత్తం 21,615 దరఖాస్తులు స్వీకరించారు. వైన్‌షాపుల దరఖాస్తులతో రూ.432.30 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ సారి అబ్కారీశాఖకు ఆంచనాలు తలకిందులయ్యాయి. దరఖాస్తు ఫీజు రూ. 3లక్షలకు పెంచడంతో టెండర్ దారులు నిరాశకు గురయ్యారు. జిల్లాలోని సరూర్‌నగర్, శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్‌లు ఉండగా మొత్తం మొత్తం 249 మద్యం షాపులు ఉన్నాయి. శంషాబాద్ పరిధిలో 111 మద్యం షాపులు, సరూర్‌నగర్ పరిధిలో 138 మద్యం షాపులున్నాయి. గత నెల 26వ తేది నుంచి అక్టోబరు 18 వరకు 15,710 దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 23 వరకు పొడిగించారు. దీంతో దరఖాస్తుల సంఖ్య కొంత మొత్తంగా పెరిగాయి. మొత్తం 16,381 దరఖాస్తులు స్వీకరించారు. దీని ద్వారా ప్రభుత్వానికి రూ.491.43 కోట్ల ఆధాయం సమకూరింది. శంషాబాద్ ఎక్జైజ్ సూపరిండెట్ పరిధిలో 111 మద్య షాపులకు 8,536 దరఖాస్తులు రాగా అందులో పురుషులకు సంబంధించి 71,85 ఉండగా మహిళలకు సంబంధించి 1,351 ఉన్నాయి. అలాగే సరూర్‌నగర్‌లోని 138 మద్యం షాపులకు గాను 7,845 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 6,113 పురుషులు, 1,732 మహిళలు దరఖాస్తు చేసుకున్నారు.

సిండికేట్‌గా మారి..

ఎలాగైనా మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు కొందరు మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారారు. దుకాణాలను సొంతం చేసుకునేందుకు వీలుకాకుంటే వచ్చిన వారితో భాగస్వామిగా మారనున్నారు. ఒక్కో దుకాణానికి 5-10 మంది సిండికేటై దరఖాస్తు చేస్తే తమలోని వారికే షాపు దక్కుతుందని పథకం వేశారు. వేర్వేరు దుకాణాలకు దరఖాస్తు చేస్తే డ్రాలో షాపు రాకుంటే రూ. 3 లక్షల నష్టపోతారని చెబుతూ సిండికేట్‌గా మారి అంతా కలిసి ఎంచుకున్న షాపులకే దరఖాస్తు చేసేలా చూసుకున్నారు. షాపు ఎవరికి దక్కినా వాటాదారులుగా చేర్చుకుంటాం.. లేదా ఎంతో కొంత డబ్బులు ఇస్తామని మాట్లాడుకుని లాభాలు వచ్చేషాపులపై వ్యాపారులు దృష్టిపెట్టారు.

నేడు మల్లికా కన్వెన్షన్ హాల్లో

రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన మద్యం దరఖాస్తుల లక్కీ డ్రాను శంషాబాద్ మండల కేంద్రంలోని మల్లికా కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి సరూర్‌నగర్, శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్లు వేర్వేరుగా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న ఈ లక్కీ డ్రాకు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి హాజరై మద్యం వ్యాపారుల సమక్షంలో లక్కీ డ్రా తీయనున్నారు. దరఖాస్తు చేసుకున్న మద్యం వ్యాపారులు గంట ముందుగా మల్లికా కన్వెన్షన్ హాల్‌కు చేరుకోవాలని, ఆధార్ కార్డు, సంబంధిత ఎక్సైజ్ అధికారి జారీ చేసిన రసీదు, ఎంట్రీ పాస్‌తో చేరుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

## అదృష్టం వరించేది ఎవరికో..!?

**- 1,808 దరఖాస్తులకు రూ 54.24 కోట్ల ఆదాయం**

**- వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్‌లో నేడు 59 మద్యం షాపులకు లక్కీడ్రా**

**- కలెక్టర్ సమక్షంలో డ్రా తీసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26) : మద్యం కిక్కు దక్కాలంటే లక్కీ పక్కా కావాలి.. లక్కీ డ్రా పద్ధతినే మద్యం షాప్‌ల కేటాయించేందుకు అబ్కారీ అధికారులు ఏర్పాట్లు చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ సమక్షంలో ఉదయం 11 గంటలకు అంబేద్కర్ భవనం, జడ్పీ కార్యాలయం, వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్‌లో లక్కీ డ్రా తీయనున్నారు. ఇందుకు సంబంధించి ఎక్సైజ్‌శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వికారాబాద్ జిల్లాలో మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు ఆశావహులు పోటీ పడ్డారు. తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు టెండర్లు దాఖలు చేశారు. చివరి రోజు వికారాబాద్ జిల్లాలోని ఎక్కైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయాల్లో కోలాహలం నెలకొంది. కార్యాలయాలు ఔత్సాహికులతో కిటకిటలాడుతూ దర్శనమిచ్చాయి. దరఖాస్తుదారులు రాత్రి వరకూ ఓపిగ్గా క్యూలో నిలబడి టెండర్లు వేశారు. జిల్లాలోని 59 మద్యం షాపులకు 1,808 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.54.24 కోట్లు ఆదాయం సమకూరింది.



వికారాబాద్ జిల్లాలో లక్కీ డ్రా కోసం ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**ఏర్పాట్లు పూర్తి చేశాం : ఎక్సైజ్‌శాఖ జిల్లా అధికారి విజయభాస్కర్**

మద్యం దుకాణాల కేటాయింపు కోసం నేడు వికారాబాద్‌లో జరిగే లక్కీ డ్రా కోసం ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. దరఖాస్తుదారులు గంట ముందుగానే వేదిక వద్దకు చేరుకోవాల్సి ఉంటుంది. డ్రాకు విచ్చేస్తున్న దరఖాస్తుదారులు ఎంట్రీపాస్ తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలి. ఎంట్రీపాస్ లేకుంటా లోపలికి అనుమతి లేదు. హాల్లోకి సెల్‌ఫోన్లు తీసుకురావడం నిషేదం. సెల్‌ఫోన్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశాం. డ్రాలో నెగ్గిన వ్యక్తులు ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ డబ్బులు అదే రోజు, లేదా మరిసటి రోజు చెల్లించాల్సి ఉంటుంది.

# ప్రతి మనిషికి నడక అవసరం

మొదటిపేజీ తరువాయి...

తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ మొదటిసారిగా ట్రయిల్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాలొన్న కలెక్టర్ మాట్లాడుతూ "మనిషి జీవితంలో ఆరోగ్యమే ప్రధానమని, దేశ శ్రేయస్సు ఆరోగ్యకరమైన జనాభా పై ఆధారపడి ఉంటుందని తెలిపారు. అనంతగిరి అటవీ ప్రాంతం ఔషధమొక్కలకు నిలయమని, ఇక్కడి గాలి ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందని, ఈ ప్రాంతములో తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ట్రయల్ రన్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో 1000 మందికి పైగా తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. నిర్వాహకులు 5కె, 10కె, 20కె, 32కె రన్ నిర్వహించి పథకాలు బహుకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనంతగిరి ఎకో అర్బన్ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎంట్రీ గేట్ బాగుందని ప్రశంసిస్తూ, పనులలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, అడిషనల్ ఎస్ పి రాము



ట్రయల్ రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నాయక్,డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మరియు హరీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తవ్వుకో యదేచ్ఛగా... అమ్ముకో మట్టిని!

**● రావల్‌కోల్, మునిరాబాద్, గుండ్లపోచంపల్లి పరిసరాల్లో బహిరంగంగా అక్రమ మట్టి తవ్వకాలు**

**● శని-ఆది సెలవులను సద్వినియోగం చేసుకుంటున్న మట్టి వ్యాపారులు అధికారులు మౌనంగా**



**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 26):**
మేడ్చల్ మండల పరిధిలో అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా అడ్డంకులు లేకుండా కొనసాగుతున్నాయి. శని, ఆదివారాలు వచ్చాయంటే మట్టి వ్యాపారులు మరింత ఉత్సాహంగా కదలికలు మొదలుపెడుతున్నారు. ప్రభుత్వ అధికారులు సెలవు దినాల్లో అందుబాటులో లేకపోవడాన్ని పూర్తిగా ఉపయోగించుకుంటూ, అనుమతులు లేకుండా ట్రాక్టర్లు, ట్రిప్పర్లతో మట్టిని తవ్వి విక్రయిస్తున్నారు.

రావల్‌కోల్, మునిరాబాద్, పూడూర్, రాజబొల్లారం గ్రామాల్లో శనివారం ఉదయం నుంచే అక్రమ మట్టి తవ్వకాలు ప్రారంభమైనట్లు స్థానికులు తెలిపారు. మునిరాబాద్‌లోని ఒక మట్టి వ్యాపారి కిష్టాపూర్ ప్రైవేట్ వెంచర్‌కు నిరాటంకంగా మట్టిని తరలించగా, గుండ్లపోచంపల్లికి చెందిన మరో పెద్ద వ్యాపారి మునిరాబాద్‌లోని కళ్యాణమండపానికి మూడు రోజులుగా అనుమతులు లేకుండా మట్టి సరఫరా చేస్తున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పేర్కొంటూ,... కొంతమంది మట్టి వ్యాపారులు అధికారులను, మాజీ ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకుని "మనపై ఎవరూ ఏమి చేయలేరు" అన్న ధైర్యంతో బహిరంగంగానే వ్యవహరిస్తున్నారు. ఫలితంగా పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందని, రహదారులు పాడై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న భారతీయ న్యాయ సంహిత -2023 ప్రకారం ప్రభుత్వ అనుమతి లేకుండా తవ్వకాలు జరపడం "సంపద దొంగతనం" (Section 303) కింద శిక్షార్హం. పబ్లిక్ ప్రాపర్టీని అనుమతి లేకుండా వినియోగించడం "అక్రమ స్వాధీనము" (Illegal Possession of Government Property) కింద పరిగణించబడుతుంది. అదేవిధంగా Mines and Minerals (Development and Regulation) Act, 1957 లోని Section 4(1) ప్రకారం అనుమతి లేకుండా తవ్వకాలు జరపడం నేరం కాగా, Section 21(5) ప్రకారం అక్రమంగా తవ్విన మట్టికి సమానమైన విలువ ప్రభుత్వానికి వసూలు చేయవచ్చు.



అలాగే BNS Section 111 (Public Nuisance) ప్రకారం ప్రజల భద్రతకు విఘాతం కలిగించే రవాణా లేదా తవ్వకాలపై కూడా శిక్ష విధించవచ్చు.

**నియంత్రణ - బాధ్యతలు రెవెన్యూ శాఖవే:**

మట్టి తవ్వకాల నియంత్రణ బాధ్యత తహసిల్దార్, మండల రెవెన్యూ అధికారులపైనే ఉంటుంది. వీరు అక్రమ తవ్వకాలను గుర్తించి పై అధికారులకు నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి అక్రమ తవ్వకాలను అరికట్టడానికి తక్షణ చర్యలు చేపట్టాలి.

అలాగే పోలీసు అధికారులు చట్టపరమైన దర్యాప్తు చేసి, అనుమతి లేని మట్టి వాహనాలను స్వాధీనం చేసుకోవాలి. పర్యావరణ శాఖ మట్టితవ్వకాల వలన భూగర్భజలాలు, పంట పొలాలు, రహదారులపై పడే ప్రభావాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాల్సిన అవసరం ఉంది. మట్టి రవాణా చేసే ట్రాక్టర్లు, ట్రిప్పర్లు వేగ నియంత్రణ లేకుండా నడవడంతో రహదారులపై ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఎక్కువ ట్రిప్పులు వేసి, ఎక్కువ సంపాదించాలనే ఉద్దేశంతో డ్రైవర్లు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. "మట్టి వ్యాపారుల దందా రాత్రింబవళ్లు కొనసాగుతోంది. అధికారులు చూడరు, చర్యలు తీసుకోరు. పర్యావరణం నాశనమవుతోంది" అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ తవ్వకాలను అరికట్టడంలో అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని మట్టి రవాణా వాహనాలను స్వాధీనం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నేడు మద్యం షాపుల కేటాయింపు

**● జిల్లాలో 11,231 దరఖాస్తులు దాఖలు**

**● డ్రా ద్వారా షాపులు కేటాయించనున్న కలెక్టర్**

**● దరఖాస్తుదారులు ఉదయం 9 గంటలలోపు చేరుకోవాలి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 26):
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నూతన మద్యం పాలసీ 2025%-%27 ప్రకారం మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ నేడు సోమవారం (27వ తేదీ) నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి 'డ్రా' పద్ధతిలో షాపులను కేటాయించనున్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.కేటాయింపు కార్యక్రమం జిల్లాల్లోని, మేడిపల్లి మండలం ఫిర్జాదీగూడలోని శ్రీ పలనీ కన్వెన్షన్ సెంటర్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది. జిల్లాలోని మేడ్చల్ యూనిట్‌లో 118, మల్కాజిగిరి యూనిట్‌లో 88 మద్యం షాపులకు కొత్త లైసెన్సులు జారీ చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 206 షాపులకు 11,231 దరఖాస్తులు దాఖల య్యాయి. వాటిలో మేడ్చల్



యూనిట్‌కి 6,063, మల్కాజిగిరి యూనిట్‌కి 5,168 దరఖాస్తులు నమోదయ్యాయి.అభ్యర్థులు ఉదయం 9 గంటలలోపు సెంటర్‌కు తప్పనిసరిగా హాజరు కావాలని ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్లు సూచించారు.అలాగే హాల్‌లో మొబైల్ ఫోన్లు అనుమతించబోవడం లేదని స్పష్టం చేశారు.

# చినుకు పడితే చిత్తడే...

మొదటిపేజీ తరువాయి...



నిలయంగా మారిందని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.రోడ్డు మరమ్మత్తు పనులో అలసత్వం వహిస్తే పెద్ద ఎత్తున ధర్నాలు,రాస్తారోకోలు చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోడ్డు మార్గాన్ని నిత్యం బీర్ ఫ్యాక్టరీ నుండి వందల అదిగా లారీలు ప్రయాణిస్తున్నందున రోడ్ అంతా గుంతల మయంగా మారిందని తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న అధికారుల స్పందన కరువైందని అన్నారు.రాత్రిళ్ళు ఈ గుంతల ప్రయాణంలో ప్రమాదాలు జరిగితే ఎవరూ బాధ్యులని ప్రశ్నించారు.ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్న ఎందరో వాహనదారులు ప్రమాదాలగురై చనిపోయినట్లు ఆయన ఆరోపించారు.చనిపోయిన వారి కుటుంబాల బాధ్యత ప్రభుత్వాన్నిదా పాలకులద ఎవరిదని ప్రశ్నించారు. ప్రజా పాలనలో ప్రజలకు కనీస సౌకర్యాలు కరువైనట్లు ఆయనతెలిపారు. ప్రభుత్వం అధికారులు స్పందించి కంకల్ నుండి అంగడిచిట్టంపల్లి గేటు వరకు ఆర్అండ్‌బి రోడ్డును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు.

## శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించిన పీజేసీజే హారిక

**కుషాయిగూడ కోర్టు న్యాయమూర్తికి ఆలయ కమిటీ ఘన స్వాగతం**

**కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్, 26):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ (పీజేసీజే) హారిక ఆదివారం రోజు శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకుంది.ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేదపండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికాడు. తదుపరి స్వామివారి దర్శనం అనంతరం హారికకు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల య ధర్మకర్త హరి పాల్గొన్నారు.



## వివిధ శుభ కార్యల్లో పాల్గొన్న ప్రభుత్వచీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి....

**నూతన వదు వరులను ఆశీర్వాదించిన పట్నం**



**తాండూరు,మేజర్ న్యూస్ (అక్టోబర్ 26):**తాండూరు పట్టణంతో పాటు ఈ నియోజకవర్గంలోని వివిధ చోట్ల ఆదివారం నాడు జరిగిన పలు శుభ కార్యక్రమాలల్లో ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలతో కలిసి ఆయన పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వాదించారు.పట్టణంలోని తులసి గార్డెన్, వినాయక పంక్షన్ హాల్, వెంకోబతో పాటు బషీరాబాద్‌లో జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమలల్లో నేతలు లక్ష్మా రెడ్డి, గోపాల్ రెడ్డి, గడ్డల రవీందర్, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యంలో పాల్గొన్న పారిజాత నర్సింహారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): వివాహ శుభకార్యంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్పేట్ మాజీ మేయర్ జిగురింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు.బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ నయీమ్ అడ్వకేట్ అన్న కూతురి వివాహం పహాడీ షరీఫ్ ప్రీమియర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో వారితో పాటు మామిడిపల్లి కాంగ్రెస్ నాయకులు లాల్ సతీష్ గౌడ్, బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, గుర్జని గణేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఓమర్ భామ్, జాఫర్ బాయ్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# మెడికల్ అసోసియేషన్ భవనానికి ఎమ్మెల్సీ విరాళం



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 26): పట్టణంలోని చేగూరు రోడ్డులో తాలుకా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్మించిన నూతన భవన ప్రారంబోత్సవ కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ప్రారంబోత్సవ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ మెడికల్ అసోసియేషన్ వారు ప్రజలకు నాణ్యమైన మందులను పంపిణీ చేయాలన్నారు. తనవంతుగ భవన నిర్మాణ, నిర్వహనకు రూ.2 లక్షల ఆర్ధిక సహాయాన్ని అందించారు. అనంతరం పట్టణంలో నూతనంగా ఏర్పాటయిన చందన ఉమెన్స్ అండ్ చిల్డ్రన్ అసుపత్రిని ప్రారంబించారు. వైద్యులు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాట్న రవీందర్, గౌస్ జానీ, దినేష్ సాగర్, మెడికల్ అసోసియేషన్ సభ్యులు కొట్టె మల్లికార్జున్, శ్యామ్, సురేష్, సయ్యద్ ఖదీర్, మాజీ కౌన్సిలర్‌లు కానుగు అనంతయ్య, నందకిశోర్, ఈశ్వర్ రాజు, సుధీర్, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



# పేదలకు వరం ఇందిరమ్మ ఇండ్లు

**– కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు బి నరేందర్**



కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 26): ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరంగా మారాయని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కొందుర్గు తమండలాధ్యక్షులు బోరిగె నరేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తాళ్లపల్లి ప్రమీల, తంగెళ్లపల్లి అనూషల ఇంటి నిర్మాణపు స్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి 90 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, కొన్ని ఇండ్లు స్లాబ్ వరకు నిర్మాణం జరిగాయని, మరికొన్ని ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని, లబ్దిదారులకు వెంట వెంటనే బిల్లులు సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తమ ఇండ్లను త్వరగా నిర్మాణం చేసుకోవాలని కోరారు. మండల కేంద్రంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి, వారి సొంతింటి కలను నిజం చేస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకంల రాములు గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చెక్కలోనిగూడ సిర్ప మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కొందుర్గు గ్రామ కమిటి అధ్యక్షులు గడ్డమీది బోయ కృష్ణ, నాయకులు పుర్ర రమేష్, జిల్లెళ్ల ప్రవీణ్, తొండపల్లి దర్శన్, చిలుక నరేష్ తదితరలు పాల్గొన్నారు.

# ప్రాణమున్నంతవరకు ప్రజల మేలుకు పాటుపడుతా

**▶▶ సొంత నిధులతో రహదారికి ఇరువైపులా కంపచెట్లు తొలగింపజేసిన బిఆర్ఎస్ నాయకుడు జెనిగెల మహేష్‌యాదవ్**

**▶▶ ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు, వాహనదారులు**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26): ప్రాణమున్నంతవరకు ప్రజల మేలుకు పాటుపడుతానని కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు జెనిగెల మహేష్‌యాదవ్ అన్నారు. ఉన్నంతలో పరులకు మేలు చేయాలన్న తలంపుతో పుట్టిపెరిగిన సొంత గ్రామం అభివృద్ధికి, నిరుపేదలకు అండగా నిలిచి తనవంతు తోడ్పాటునందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలం కర్కల్‌పహాడ్ గేట్ నుండి ఎక్వాయిపల్లి గ్రామ రహదారిని గతకొంత కాలంగా పట్టించుకునేవారు లేక రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజలకు మేలు చేయాలన్న తలంపుతో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు జెనిగెల మహేష్‌యాదవ్ ఆదివారం తన సొంత నిధులతో రహదారికి ఇరువైపులా ప్రమాదకరంగా పెరిగిన కంపచెట్లను జెసిబి సహాయంతో తొలగింపజేశారు. రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు తొలగింపజేసిన మహేష్‌యాదవ్‌కు ఎక్వాయిపల్లి గ్రామస్థులతో పాటు ఈ రహదారిపై రాకపోకలు సాగించే ముద్విన్, చరికొండ, ఫిరోజ్‌నగర్, నాగిల్ల తదితర గ్రామాల ప్రజలు, వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తూ మహేష్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్వాయిపల్లి రోడ్డుపైన చెట్లు పెరగడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించి సేవాధృక్పధంతో కంపచెట్లు తొలగింపజేసినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి గోతులమయంగా మారిన ఎక్వాయిపల్లి రోడ్డుకు మరమ్మత్తులు చేయించి ప్రజల ఇబ్బందులు దూరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు బిక్షపతి, నర్సింహ్మా, సురేష్, చంటి, గణేష్, శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26) : మండల పరిదిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి లక్ష్మి యలమందారెడ్డి దంపతుల కుమారుడు సత్యనారాయణరెడ్డి, వేలంపాటి రజిని నాగేంద్రరెడ్డి కుమార్తె లక్ష్మీపియాంక వివాహము ఆదివారం మన్నెగూడలోని బియంఆర్ సార్థ కన్వెన్షన్ సెంటర్‌లో కన్నుల విందుగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి కల్వకుర్తి మాజీ శాసన సభ్యులు గుర్కా జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు సత్యనారాయణరెడ్డి, లక్ష్మీప్రియాంకలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతోత్సవంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్‌యాదవ్, ఓరుగంటి వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యాక్షులు శంకర్, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, నాయకులు తిరుపతి, స్వామిగౌడ్, శ్రీశైలంయాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాషా, నరహరిల ఆశయాలను కొనసాగిద్దాం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 26): కామ్రేడ్ మహబూబ్ పాషా నరహరిల ఆశయ సాధన కొనసాగిద్దామని సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ అన్నారు. 36 వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో పాషానరహరి భవనం, నేదునూర్‌లో స్థూపం వద్ద వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు అంకగళ్ల కుమార్, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. పాషానరహరిలు రంగారెడ్డి జిల్లాలో అనేక పోరాటాలు నిర్వహించి పేదలకు అండగా నిలిచారని అన్నారు. పేదలకు అండగా నిలబడి ఇబ్రాహింపట్నం నియోజకవర్గంలో ఎర్రజెండాను గ్రామగ్రామానికి తీసుకెళ్లారని గుర్తు చేశారు.కందుకూరు మండలంలో కందుకూరు, దెబ్బడగూడ,నేదునూరు, మీర్‌ఖాన్‌పేట్,పులిమామిడి భూములపై పోరాటం చేసిన వారిలో ముందున్నారని తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాటం చేసిన నాయకులను అర్ధరాత్రి సమయంలో దారికాసి లింగంపల్లి గేట్ వద్ద గొడ్డళ్లతో అతికిరాతకంగా చంపడం పిరికిపందచర్యగా అభివర్ణించారు.నాటి నుండి నేటి వరకు ఎర్రజెండా వన్నె తగ్గలేదని, ప్రజా సమస్యలు ఉన్నంత వరకు ఎర్ర జెండా ఉంటుందని పేర్కొన్నారు. పాషానరహరి వారుసులుగా అనేక భూపోరాటాలు నిర్వహిస్తూ పేదల పక్షాన పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఉన్ని సాయిలు, శ్రీరాములు, శ్రీనివాస్,రాములు, సీఐటీయు నాయకులు రాయికంటి శేఖర్, మధు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ వివాహనికి హజరైన రామక్రిష్ణారెడ్డి



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): మణికొండ మున్సిపల్ నాయకులు చంద్రశేఖర్ వివాహ వేడుక మహబూనగర్‌జిల్లా కందూర్ గ్రామంలో జరుగడంతో మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి హజరై వదు వరూలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దొలు శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో కోట్లాది రూపాయల భారీ చీటింగ్

- మందిని మాయం చేసి పరారీ ఐన మెడికల్ షాపు కుటుంబం
- దాదాపుగా పది కోట్ల రూపాయల మేరకు టోకరా వేసిన చీటర్.
- ఫ్యామిలీతో కలిసి పరారైన మాయల మార్వాడీ
- లబోదిబో అంటున్న బాధిత కుటుంబాలు
- తాండూరుకు సోకిన బీహార్ కల్చర్



సంపత్ నిర్వహించే మెడికల్ షాపు దృశ్యం.

**తాండూరు మేజర్ న్యూస్(అక్టోబర్ 26):** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో హోల్-సేల్ మరియు రిటైల్ మెడికల్ షాపు నిర్వహిస్తున్న ఒక వ్యక్తి కోట్లాది రూపాయల మేరకు దోచుకొని పలువురికి టోకరా వేసి పరారైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మోసగాని చీటింగ్ వ్యవహారం ,దుర్మార్గం తాజాగా ఆదివారం నాడు తాండూరులో ఎక్కడ చూసినా ఇదే టాక్ నడుస్తూ కొందరు పోలీసు మెట్లు ఎక్కడానికి సిద్ధమయ్యారు. తాండూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు మార్గం,పాత డాగ్ బంగ్లా రూట్‌లో ఉన్న శ్రీ గోపాల్ మెడికల్ షాపు నిర్వహిస్తున్న సంపత్ కుమార్ రాటీ ఈ మోసానికి పాల్పడ్డట్టు పలువురు బాధితులు వెల్లడించారు. హోల్ సేల్ మరియు రిటైల్ మెడికల్ షాపు నిర్వహించడం తోపాటు ఈయన ప్రైవేట్‌గా లక్షలాది రూపాయల మేరకు చిట్టీల వ్యాపారం చేయడం తోపాటు బంగారం పెట్టుకుని వడ్డీకి డబ్బులు ఇవ్వడం ఈయన వ్యాపారం. ఇందులో భాగంగానే పెద్ద మొత్తంలో బంగారం కుదువ పెట్టుకోవడం,చిట్టీలు వేసుకొని దాదాపుగా పది కోట్ల మేరకు చీటింగ్ చేసినట్లు తెలుస్తుంది. పెద్ద మొత్తంలో చిట్టీలు వేసుకోవడం, చాలామందికి సంబంధించిన బంగారం కుదువ పెట్టుకోవడం జరిగింది.

చిట్టీల డబ్బుల గురించి బాధితుల నుంచిఒత్తిడ్లు రావడంతో దీపావళి పండుగ రెండో రోజే కుటుంబంతో సహా పరారు అయ్యారు. సంపత్ కుమార్ రాటీ తోపాటు ఆయన కుమారులైన సచిన్ రాటి,శ్రీ గోపాల్ రాటి తోపాటు మిగితా కుటుంబ సభ్యులు మార్వాడీ బజార్‌లో ఉన్న తన నివాసం తోపాటు మెడికల్ షాపుకు తాళాలు వేసి పరారూ అయ్యారు,రెండు చోట్ల తాళాలు పడడంతో బాధితులు లబోదిబో అంటున్నారు. సంపత్ కుమార్ రాటి ఎంతో మంచి వ్యక్తిగా మెలిగి చాలామందికి టోకరా వేసి వెళ్లిపోయారని ఎక్కడ చూసినా ఇదే చర్చించుకుంటున్నారు. నష్ట పోయిన బాధితులు లబిడిబో అంటూ పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కడానికి సిద్ధమయ్యారు. చీటింగ్‌కు పాల్పడిన సంపత్ తనను నమ్మిన వారికి ఎక్కువ మోసం చేసినట్లు తెలుస్తుంది. తన నివాసం పక్కల ఉండే ఒక వ్యక్తికి ఏకంగా అరవై లక్షలు,ఒక మెడికల్ షాపు నిర్వహిస్తున్న మరో వ్యక్తికి లక్షల్లో టోకరా వెడినట్లు తెలుస్తోంది. మార్వాడీ బజార్‌లోని తమ మార్వాడీలకు చెందిన వారినే ఎక్కువ మోసం చేసినట్లు తెలుస్తోంది.

ఎంతో మందికి టోకరా వేసిన చాలా మంది ముందుకు రాలేకపోతున్నారు. ఇల్లీగల్ చిట్టీలు వేయడంతో కొందరు ఫిర్యాదు చేయడానికి వెనకడుగు వేస్తున్నారు. ఏదేమైనా పెద్ద సంఖ్యలో బాధితులు అందరూ కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం వస్తుంది. ఇదిలా ఉండగా తాండూరులో ఇటీవల కాలంలో మోసాలు,చీటింగ్ వ్యవహారాలు,భూ ఖబ్జాలు పెచ్చు పెరిగిపోతున్నాయి అని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. బీహార్ కల్చర్ తాండూరులో కూడా మొదలయ్యింది అని చర్చ సాగుతోంది.

# ప్రారంభం కాని మూడు చింతలపల్లి తాసిల్దార్ కార్యాలయం

- అద్దె భవనంలోనే కొనసాగుతున్న ప్రజా సేవలు
- భవనం పూర్తి అయ్యి సంవత్సరం గడిచినా ప్రారంభం లేదు
- కలెక్టర్ చొరవ కోరుతున్న ప్రజలు



అద్దె భవనంలో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయం



నూతనంగా నిర్మించిన తాసిల్దార్ కార్యాలయం

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 26):** మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండల పరిధిలోని పలు గ్రామాలను కలుపుతూ ఏర్పాటు చేసిన మూడు చింతలపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం భవనం ప్రారంభం కాకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కొత్త మండలం ఏర్పాటై, తహసల్దార్ సహా అన్ని శాఖలను తాత్కాలికంగా అద్దె భవనాల్లో ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో రూ.80 లక్షల వ్యయంతో నూతన తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం పూర్తయినా, సంవత్సరం గడిచినప్పటికీ ప్రారంభం కాని పరిస్థితి కొనసాగుతోంది. అద్దె భవనంలో ఇరుకైన గదుల్లో కార్యాలయం నడవడంతో ప్రజలు, సిబ్బంది ఇద్దరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ భూములరిజిస్ట్రేషన్ బాధ్యతలు కూడా తహసిల్దార్ కార్యాలయానికే అప్పగించడంతో రద్దీ ఎక్కువై,సేవల కొరకై వచ్చిన ప్రజలు కూర్చోవడానికి కూడా తగిన సౌకర్యాలు లేని పరిస్థితి నెలకొంది. ఎండలో నిలబడి సేవల కోసం ఎదురుచూస్తున్న ప్రజలు ప్రభుత్వం నిర్లక్ష్యంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు, స్థానిక నాయకులు జిల్లా కలెక్టర్ తక్షణ చొరవ తీసుకుని కొత్త తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

# తాండూరులో జరిగిన పలు శుభ కార్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## నూతన వదు వరులను ఆశీర్వాదించిన బుయ్యని

**తాండూరు, మేజర్ న్యూస్(అక్టోబర్ 26):** తాండూరు పట్టణంలోని వివిధ చోట్ల ఆదివారం నాడు జరిగిన వివాహ శుభ కార్యక్రమాలల్లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలతో కలిసి ఆయన పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వాదించారు. టౌన్‌లోని తులసి గార్డెన్, వినాయక పంక్షన్ హోల్, ఎంపీటీ హల్, వెంకోబ, ఏఆర్ గార్డెన్‌లో జరిగిన పెండ్లి కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, బాల్ రెడ్డి. అజయ్ ప్రసాద్, మైపాల్ రెడ్డి, మాధవ రెడ్డి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



పెండ్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని.

# విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

## జేఏసీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 26):** మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటేడ్ గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వ్యాపారవేత్త రతన్‌లాల్‌లాహోటి అన్నారు. కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం హోదాలో ఉండటంతో అభివృద్ధి జరుగుతుందని భావించిన ప్రజలు విద్యాసంస్థల తరలింపుతో నిరాశకు గురవుతున్నారన్నారు. కొడంగల్‌కు మంజూర్ చేసిన మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటేడ్ గురుకులాలతో పాటు మరిన్ని విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ జీ.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, యు.రమేశ్‌బాబు, సూర్యనాయక్, నవాజ్, భీమరాజు, మధుసూదన్‌యాదవ్, రవీందర్‌నాయక్, పాండ్యనాయక్, వహీద్, చిన్నయ్య, బిచ్చప్ప, రుక్మోద్దిన్, పకీరప్ప, తుకారం తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతరానికి అంబేద్కర్ స్ఫూర్తి దాయకం...

- బోడుప్పల్లో 349వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు జ్ఞానమాల
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య



**మేడిపల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26):** నేటి యువతరానికి అంబేద్కర్ జీవితం స్ఫూర్తి దాయకమని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 349వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ తన మేధస్సును, తన జీవితాన్ని భారతీయుల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దార పోసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి రౌండు టేబుల్ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత, పీడిత, బడుగు, బలహీన వర్గాల దుర్భర పరిస్థితిని, నాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వివరించి బ్రిటిష్ పత్రికలు సైతం అభినందించే విధంగా చేసిన మహెూన్నతమైన వ్యక్తి అని అన్నారు. ప్రతి యువకుడు అంబేద్కర్ స్ఫూర్తితో అత్యున్నత విద్యలను అభ్యసించి విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలుశ్రీరాములు, గరుగుల యాకయ్య, సగ్గు నరసింహ, వై శ్రీనివాస్, బండారి సాయి, ఏ రాజేష్, యేసు రాజు, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి : సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరప్పు శ్రీనివాస్

కందుకూరు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 26)మిషన్ భగీరథ పంపు మోటర్స్ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరప్పు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం కార్మికులకు మద్దతుగా మండలంలోని ముర్చర్ల రెవెన్యూ పరిధిలో మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద కార్మికులకు నిరసనలో పాల్గొని రెండు నెలల నుండి జీతాలు రాక తమజీవితాలను నెట్టుకొస్తున్నామని కార్మికులు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... ధరలకు అనుగుణంగా 26 వేల జీతంతో పాటు పీఎఫ్,ఈఎస్ఐ,కార్మికులకు గుర్తింపు కార్డులు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పని చేసే ప్రదేశంలో గ్లౌజ్‌లు,షూ అందించాలని,లైట్స్ పెట్టించాలని ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. వారం రోజుల్లో డబ్బులు చెల్లించకపోతే కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## అబ్దుల్‌కలాం నేషనల్ ప్రతిభా అవార్డు పొందిన డాక్టర్ బాలగోని వెంకట్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26): మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ గేయరచయిత డాక్టర్ బాలగోని వెంకట్ జాతీయ స్థాయి పురస్కారమైన డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డును పొందినట్లు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం మాడ్గుల క్షేత్రసహాయకులు ముద్దం కృష్ణగౌడ్ తెలిపారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సౌతెర్న్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ వారు వివిధ రంగాల్లో సేవలందిస్తున్న 32మందికి ఈ పురస్కారాలు అందజేయగా వారిలో ఒకరైన బాలగోని వెంకట్‌కు ఈ అరుదైన అవకాశం దక్కినట్లు ముద్దం కృష్ణగౌడ్ వివరించారు. ఈమేరకు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు వెంకటేశ్వర మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో సౌతెర్న్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ పి. నాగయ్య, జాతీయ కన్వీనర్లు పి. రాజరత్నకుమార్, రాయలసీమ ఇంచార్జ్ ఎస్.పి రసూల్, మాజీ ఎమ్మెల్సీ, ఎస్‌పిఎల్‌టిఓ గౌరవాధ్యక్షులు కె.ఎస్ లక్ష్మణరావుల చేతులమీదుగా డాక్టర్ బాలగోని వెంకట్ జాతీయస్థాయి పురస్కారం అందుకున్నట్లు కృష్ణగౌడ్ తెలిపారు.నిరుపేద గౌడ కుటుంబంలో జన్మించి చిన్నతనం నుండే స్వయం కృషితో ఎదిగిన వెంకట్‌కు ఈ పురస్కారం దక్కడం పట్ల గౌడ సంక్షేమ సంఘంతో పాటు మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## వైన్‌షాపు టెండర్లకు నేడు శంషాబాద్‌లో లక్రీ డ్రా

▶▶ శంషాబాద్ మల్లికా కన్వెన్షన్‌లో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా చేపట్టే లక్కీ డ్రా ▶▶ దరకాస్తుదారులంతా ఉదయం

**9గంటలకల్లా కన్వెన్షన్‌కు ఎంట్రీపాస్‌తో చేరుకోవాలి: ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్‌చౌహాన్**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26): ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల పరిధిలోని 17 మధ్యం షాపులకు మొత్తంగా 642 మంది దరకాస్తు చేసుకున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్‌చౌహాన్ తెలిపారు. గతనెల 26 నుండి ఈనెల 23వరకు వచ్చిన మధ్యంషాప్ టెండర్లకు సోమవారం శంషాబాద్ మల్లికా కన్వెన్షన్ హాల్‌లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా లక్కీ డ్రా తీయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు లక్కీ డ్రా వివరాలను ఆదివారం సి.ఐ బద్యానాథ్ చౌహాన్ వెల్లడిస్తూ ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మొత్తం 17 షాపులు ఉండగా వాటిలో మాడ్గుల మండలంలోని మూడు వైన్ షాపులకు గాను మాడ్గుల వైన్ షాప్‌కు 26, ఇర్విన్ వైన్‌షాప్‌కు 30, కొల్కులపల్లి వైన్‌షాప్‌కు 26 మంది దరకాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. టెండర్ దరకాస్తుదారులంతా సోమవారం ఉదయం 9గంటలకల్లా శంషాబాద్ మల్లికా కన్వెన్షన్‌కు తమకు అందజేసిన ఎంట్రీ పాస్‌తో హాజరుకావాలని సి.ఐ కోరారు.




## మాడ్గుల మండల స్వర్ణకారుల నూతనకార్యవర్గం ఎన్నిక

**ఎన్నికను పర్యవేక్షించిన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26): మాడ్గుల మండల స్వర్ణకారుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికను ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వర్ణకారుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మారోజు జంగాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరం సంతోష్‌చారి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు జగదీశ్వరాచారి, దిల్‌షుక్‌నగర్ కమిటి మాజీ అధ్యక్షులు రవిచారిలు ముఖ్య అతిధులుగా హాజరుకాగా మండలంలోని వివిధ గ్రామాల స్వర్ణకారులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణకారుల సంఘం జిల్లా , రాష్ట్ర నేతల పర్యవేక్షణలో నిర్వహించిన ఎన్నికలో మాడ్గుల మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులుగా చేపూరి ముకుందాచారి, ఉపాధ్యక్షులుగా శ్రీరామదాసు శ్రీనివాస్‌చారి, ప్రధాన కార్యదర్శిగా కాసోజు నవీన్‌చారి, సహాయకార్యదర్శిగా కాసోజు విశ్వరూపాచారి, కోశాధికారిగా చేపూరి కృష్ణమాచారి, ముఖ్య సలహాదారుగా మహేశ్వరం శేఖరాచారిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని, జిల్లా, రాష్ట్ర నాయకులను మండలంలోని వివిధ గ్రామాల స్వర్ణకారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల స్వర్ణకారులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అంతరాయంగా ఉన్న చెట్లను తొలగించిన యాచారం పోలీసులు

యాచారం,మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): మండల కేంద్రంలోని తమ్మలోని గూడ , కొత్తపల్లి గ్రామాల్లో రోడ్డుకు అడ్డంగా, వాహనదారులకు ఇబ్బందికరంగా, పెద్ద వాహనాలకు అంతరాయం గా ఉన్న చెట్ల కొమ్మలను యాచారం పోలీసులు ఆదివారం జెసిబి ని ఉపయోగించి తొలగించారు. ఈ సందర్భంగా పోలీసులు రోడ్డుపై ఉన్న చెట్లను తొలగించడంలో తమ శ్రమదానం చేశారు. సీఐ నందిశ్వర్ మాట్లాడుతూ... రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నట్లు, పెద్ద వాహనాలకు తెల్లవారుజాము సమయంలో ఈ చెట్ల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, తరచుగా వాహనాలకు అసౌకర్యం కలిగిస్తూ, ప్రమాదాలకు దారితీస్తున్న రహదారికి అడ్డుగా ఉన్న కొమ్మలను డోజర్లు, జేసీబీలను ఉపయోగించి తొలగించినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది కొమ్ములను తొలగించడంలో శ్రమదానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మధు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## భారత ప్రధాని నరేంద్రమోది 127వ మన్‌కీ బాత్ కార్యక్రమం



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26)ః భారత ప్రధాని నరేంద్రమోది 127వ మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని బూత్ నెంబర్ 60లో మోది ప్రసంగాన్ని వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ దేశ సంస్కృతులు పండుగల గురించి వివరించడం జరిగింది అలాగే ఈ నెల 22న కొమరం బీమ్, నవంబర్ 7న సర్దార్ వల్లభాయ్ పటే ల్ జయంతి వేడుకలను గుర్తు చేస్తూ వారు దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్‌కుమార్‌గౌడ్, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంకణాల శివరాం రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ మధు ఓర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బాచారంలో ఉచిత వైద్య శిబిరం





అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ః (అక్టోబర్ 26): అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధి బాచారంలో ఆదివారం మాధవాస్ న్యూరో క్లినిక్ ఆధ్వర్యంలో ప్రముఖ నరాల వైద్యుడు కలకుంట్ల హేమంత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని మాజీ సర్పంచ్ సంతోష కిషన్, ఉపసర్పంచ్ ప్రభాకర్, దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, జగదీష్, పటేల్ కిరణ్ సమన్వయంతో ఏర్పాటు చేయగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారికి ఉచిత నరాల పరీక్షలు, షుగర్, బీపీ పరీక్షలు, ఇతర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ హేమంత్ తెలిపారు. నరాల సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, సమయానికి నిర్ధారణ, చికిత్స ఎంత ముఖ్యమో వివరించారు. కార్యక్రమంలో డా. సందీప్, రాకేష్, నాగరాజు, నరేందర్, విఘ్నేష్, పరమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ సైబరాబాద్ పోలీస్..

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కేరళ రాష్ట్రం ఆలప్పుళ జిల్లా, నూరానాడ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక మహిళ అదృశ్యం కేసు, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్‌లో సుఖాంతమైంది. తన భార్య కనిపించడం లేదంటూ ఓ రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కేరళ పోలీసులు, దర్యాప్తులో భాగంగా సేకరించిన సాంకేతిక ఆధారాల ద్వారా ఆ మహిళ ఆచూకీ హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. దీంతో, కేరళ పోలీస్ సిజు నేతృత్వంలో రాజేష్, జాయిష్, రీజని అనే నలుగురు కేరళ పోలీసు సిబ్బంది మఫ్టీలో శనివారం హైదరాబాద్ చేరుకున్నారు. వారు బాలానగర్ సీఐ టి. నరసింహ రాజును కలిసి విషయం వివరించి, తమకు సహాయం చేయాల్సిందిగా కోరారు. ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు వెంటనే స్పందించి, సిబ్బందిని కేరళ బృందానికి సహాయకులుగా కేటాయించడమే కాక, సాంకేతిక అంశాల్లో కీలక సహకారాన్ని అందించారు. రెండు రాష్ట్రాల పోలీస్ శాఖలు అత్యున్నత సమన్వయంతో పనిచేయడంతో, గంటల వ్యవధిలోనే అదృశ్యమైన మహిళ ఆచూకీ లభించింది. పోలీసులు ఆ మహిళను ప్రోటోకాల్ ప్రకారం బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో హాజరుపరిచి, అనంతరం కేరళకు తరలించారు. కీలకమైన ఈ కేసులో చివరి నిమిషంలో సహాయం కోరినప్పటికీ, బాధ్యతగా తీసుకుని సహకరించిన బాలానగర్ పోలీసులకు కేరళ పోలీసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు...

● ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, తీన్మార్ మల్లన్న ● ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ● శుభాకాంక్షలు తెలిపిన పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు










**మేడిపల్లి మేజర్ న్యూస్ అక్టోబర్ 26**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు వివిఆర్ బ్యాంకట్ హాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంఘాల నేతలు, అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, తీన్మార్ మల్లన్న, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ గోగుల సరిత, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొనగా పలు మున్సిపల్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తుంగతుర్తి రవిని ఘనంగా సన్మానించి, గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తుంగతుర్తి రవి పిలుపుమేరకు వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూల బొకేలు కాకుండా నోటు పుస్తకాలు, పెన్నులు బహుమతిగా అందించడం విశేషం. అనంతరం ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఆర్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటుతో పాటుగా అను నిత్యం ప్రజా సేవతో ముందుకు సాగుతూ ప్రజా ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా తన వంతు కృషిగా నిర్విరామంగా పనిచేస్తానని పేర్కొన్నారు.తనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పిట్టల శ్రీశైలంకు రైతు నేస్తం పురస్కారం





ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్, 26):
రైతు నేస్తం 21వ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ వ్యవ సాయ శాస్త్రవేత్త డాక్టర్ ఐవీ సుబ్బారావు పేరిట వ్యవ సాయ రంగంలో విశేష కృషి చేసిన అంకుషాపూర్‌కు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు పిట్టల శ్రీశైలంకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రైతునేస్తం' పురష్కారాలు -2025 ప్రదానం చేశారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లో ఉన్న స్వర్ణ భారత్ ట్రస్ట్ ప్రాంగణంలో ముప్పవరపు ఫౌండేషన్, రైతునేస్తం ఫౌండేషన్ల సంయుక్త నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో రైతు విభాగంలో 12 మంది, శాస్త్రవేత్తల విభాగంలో 12 మంది, నూతన ఆవిష్కరణల విభాగంలో ఐదుగురు, విస్తరణ విభాగంలో 12 మందికి అవార్డులను అందుకున్నా రు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రైతు నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత యడ్లపల్లి వెంకటే శ్వరరావు, ముప్పవరపు ఫౌండేషన్ ఆద్యక్షులు హర్షవర్ధన్, వ్యవసాయ శాస్త్రవేత్త కొసరాజు చంద్రశేఖర్, రెవిన్యూ నిపుణులు భూమి సునీల్, ఛత్తీస్గఢ్ ఔషద మ్మొక్కల సంస్థ డైరెక్టర్జె జెవి రావు తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ వ్యవ సాయ శాస్త్రవేత్త డాక్టర్ ఐవీ సుబ్బారావు పేరిట ప్రకృతి వ్యవ సాయంలో విశేష కృషి చేస్తున్న అంకుషాపూర్ కు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు పిట్టల శ్రీశైలం ను ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి, ప్రకృతి సేద్య రైతులు జిట్ట జ్యోతి, బాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు జంపాల రమేష్, మాజీ కౌన్సిలర్ మేకల పద్మారావు, బిఆర్ఎస్ నాయకులు వరికుప్పల లింగస్వామి, సత్యం, సామాజిక కార్యకర్తలు సందుపట్ల జీవన్ రెడ్డి, జెల్లీ కిషన్, కొమ్మిడి మురళిదర్ రెడ్డి, యాదగిరి, చిలుక గణేష్,బోగ రాజేశ్వర్ తదితరులు అభినందించారు.

# నీలిమ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నీలిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం, శిబిరంలో 515 మందికి పైగా వైద్య సేవలు అందించబడ్డాయని చెప్పారు. ఇప్పటివరకు నీలిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో 113 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించగా, ప్రజల సౌకర్యార్థం 50 శాతం రాయితీ కార్డులు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. అదనంగా ప్రతి నెల 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు నీలిమ-9 కార్డుల ద్వారా ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలకు నిరంతరంగా వైద్య సేవలు అందించేలా ప్రోత్సాహం అందిస్తున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి పోచారం మున్సిపాలిటీ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైదులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి




**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26):**
దోమ మండల పరిధిలోని తిమ్మాయిపల్లి సాయిగణేష్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నాడు వర్త్య రుక్కి బాయ్, బాబు నాయక్ కూతురు రేష్మ వివాహ వేడుకల్లో రాకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి శుభాకా ంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చాపలవెంక టయ్య,చాపల లక్ష్మయ్య, మైలారం రాజునాయక్, ఉప సర్పంచ్ కొత్త జంగయ్య, ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు మజ్జిగ వెంకటయ్య, వెంకట్ రామ్ రెడ్డి, కొత్త చంద్రయ్య,చాపల శ్రీనివాస్,నీరటి కిష్టయ్య, చాపల హనుమ య్య, కొత్త అంజిలయ్య, సుదర్శన్ రెడ్డి,బాబార్, మల్లగస్ వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఉచిత ఉజ్వల యోజన గ్యాస్‌ను పొందుటకు దరఖాస్తు చేసుకోవాలి

● దోమ హెచ్.పీ గ్యాస్ డీలర్ జి.విష్ణువర్ధన్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): దోమ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పేద ప్రజలు ప్రధానమంత్రి ఉచిత ఉజ్వల యోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని దోమ హెచ్.పీ గ్యాస్ డీలర్ జి.విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. దీనిని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అర్హులైన వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన తెల్ల రేషన్ కార్డులు కలిగిన, ధనవంతులు కాకుండా పేదవారు దరఖాస్తు చేసుకోవాలని ఈ పథకానికి పురుషులు అనర్హులు అన్ని తెలిపారు .ఈ పథకానికి జత చేయాల్సిన పత్రాలు, యజమానిరాలు తెల్ల రేషన్ కార్డు,యజమానిరాలు ఆధార్ కార్డుతో పాటు రేషన్ కార్డులో ఉన్న సభ్యుల ఆధార్ కార్డ్ జిరాక్స్ లు బ్యాంకు ఖాతా పాసు పుస్తకం జిరాక్స్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు,దోమ హెచ్.పీ గ్యాస్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు

**25000 విరాళం అందించిన సమాజ సేవకులు భాస్కర్ గౌడ్**




**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26):**
దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామాంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని దోమ ఎస్సై వసంత్ జాదవ్ అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ. 25,000 లను అయినాపూర్ గ్రామ సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ అందించారు. అయినాపూర్ గ్రామంలో ఆదివారం ఎస్ఐ వసంత్ జాదవ్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగప డతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థిపై అసభ్య ప్రవర్తన చేసిన ఉపాధ్యాయుడు

# రాఘవేందర్ రెడ్డి సస్పెండ్...

### ఎంఈఓ వెంకటయ్య గౌడ్ వెల్లడి

తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): కీచక ఉపాధ్యాయుడు విద్యార్థినిపై అసభ్య ప్రవర్తన కనపరచిన ఉపాధ్యాయుడు రాఘవేందర్ రెడ్డిని సస్పెండ్ చేసినట్లు డీఈవో ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈఓ వెంకటయ్య గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాఘవేందర్ రెడ్డి ఒక విద్యార్థినిపై అసభ్యకర ప్రవర్తన చేసినట్లు విచారణలో తేలడంతో డీఈవో సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తాండూర్ మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థినులపై ఎలాంటి అసభ్య ప్రవర్తన, చేసిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పిల్లలకు భావితరానికి భవిష్యత్తును ఇచ్చే ఉపాధ్యాయులము మనము అని పేర్కొన్నారు.



## అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కు దళిత సమైక్య నాయకుల వినతి**



శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండల కేంద్రం వద్ద నిర్మాణంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి25 లక్షల నిధులు మంజూరు చేయాలని ఆదివారం దళిత సమాఖ్య అధ్యక్షులు బి ఎన్ రామ్మోహన్ ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి భిక్షపతి ఊరడి వెంకటేష్ ,కొమ్ము వినోద్, మునికొండ నవీన్ ,పిట్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఛలో ఢిల్లీ

**'హలో మాల-చలో ఢిల్లీ' కరపత్రం ఆవిష్కరణ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 26): రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26న ఢిల్లీలో జరగనున్న 'చలో ఢిల్లీ సభ' కు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం రోజున ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ మాల మహానాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం, ఉపాధ్యక్షుడు పడిగం ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి నివాసంలో జరిగింది. ఆయన చేతుల మీదుగా 'హలో మాల%-%చలో ఢిల్లీ' కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, "రాజ్యాంగాన్ని కాపాడుకోవడం, అందులో పొందుపరచిన హక్కులను సాధించడం మన అందరి సమిష్టి బాధ్యత. సామాజిక న్యాయం సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి," అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు, నాగారం పట్టణ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కీసర మండల అధ్యక్షుడు కోలా కృష్ణ యాదవ్, జాతీయ మాల మహానాడు దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు అరిగె నాగరాజు, అర్బిక్ కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాటా రాజు, ప్రధాన కార్యదర్శి సనాధి సాయిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాయ్ రాజు, మాల సంఘం సీనియర్ నాయకులు దిలీప్, మోతె రాజేంద్ర ప్రసాద్, యువ నాయకులు ప్రవీణ్, కేవీ అర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులకు మహర్దశ

## అభివృద్ధి కోసం అదనపు నిధులు : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఫరూఖ్‌నగర్ , మేజర్‌న్యూస్ (అక్టోబరు 26): నియోజకవర్గ పరిధిలో ఉన్న రహదారుల రూపు రేఖలు మారనున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రూ. 30 కోట్లతో ఎన్‌హెచ్ 44 కొత్తూరు నుండి మామిడిపల్లి గ్రామం వరకు, రూ.15 కోట్ల నిధులతో నందిగామ మండల కేంద్రం నుండి నర్సప్పగూడ మీదుగా చేగూరు గ్రామం వరకు, అదేవిధంగా రూ.14కోట్ల నిధులతో హాజీపల్లి గ్రామం నుండి అయ్యవారి పల్లి గ్రామం వరకు, రూ.18కోట్ల నిధులతో కొందుర్గు మండల కేంద్రం నుండి కొల్లూరు మీదుగా నవాబ్‌పేట వరకు, రూ.19 కోట్లతో కొత్తూరు నుండి కేశంపేట వరకు బీటీ రహదారుల విస్తరణ జరుగుతుందన్నారు. ఇందుకు సంబందించి టెండర్లను కూడా ఆహ్వానించడం జరిగిందన్నారు. అదేవిందగా హెచ్ఎండిఏ ద్వారా రూ.10 కోట్ల నిధులతో ఎన్‌హెచ్44 నుండి వీర్లపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు ఏర్పాటు జరగనుందన్నారు. దీంతో పాటుగా షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా నిర్మాణమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ వ్యయం అంచనాలు దాటుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్‌కు నాలుగు విడతల్లో రూ.7 కోట్లు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనంలో పెండింగ్‌లో ఉన్న పనుల నిర్వహణ కోసం అదనంగా రూ.5.31 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తిచేసి పేదప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బాల్‌రాజ్‌గౌడ్, ఫరుక్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, నాయకులు చెంది తిరుపతి రెడ్డి, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దీపారాధనకు పూజా సామాగ్రి అందజేత



కందుకూరు, మేజర్‌న్యూస్( అక్టోబర్ 26): గ్రామాలలోని గ్రామ దేవతల ఆలయాలలో దీపారాధన చేయడానికి దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూజ సామాగ్రి ఆదివారం కందుకూరు మండల కేంద్రంతో పాటు, ముచ్చర్ల, ఉట్లపల్లి,దాసర్లపల్లి గ్రామాలలోని ఎల్లమ్మ,ఈదమ్మ,మైసమ్మ, చెన్నకేశ్వర స్వామి, హన్‌మాన్, శివాలయాలలో కార్తికమాసం పురస్కరించుకుని గ్రామ దేవతలకు దీపారాధన సామాగ్రిని అందించారు. కార్తిక మాసం అంతటా ఆలయాలలో దీపాలు వెలగించాలనే సంకల్పంతో ఇట్టి కార్యక్రమం చేపట్టడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు మొగిల్ల శ్రీకాంత్ తెలిపారు. గ్రామ దేవతలు అంటే గ్రామాన్ని, పంటలను రక్షించడానికి,విపత్తులను నివవారించడానికి, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలనే ప్రగాఢ నమ్మకంతో గ్రామ దేవతలను భక్తి, శక్తి భావన కలిగించే పూజిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేరంగులు కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ మల్లేష్, మాదారం కృష్ణగౌడ్, చెన్నయ్య, ఊటు మహేందర్, కావలి సందీప్, బాల్‌రాజ్, పొలమోని రాజు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రశేఖర్ వివాహం



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): మణికొండ మున్సిపల్ నాయకులు చంద్రశేఖర్ వివాహ వేడుక మహబూబ్‌నగర్‌జిల్లా కందూర్ గ్రామంలో జరుగడంతో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ యువ అధ్యక్షులు సంగం శ్రీకాంత్, యువ నాయకులు హుస్సేన్, శివకుమార్, గోపి సాగర్, తిరుపతి వధు వరులను ఆశీర్వదించారు.

## ఎస్సీలను బీసీలుగా ఓటర్ జాబితాలో చూపిన వైనం....

**గౌతపూర్‌లో 400 మంది ఓటు హక్కు ఉండగా బీసీలుగా.**



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( అక్టోబర్ 26): తాండూరు మండల పరిధిలోని గౌతపూర్ గ్రామంలో ఎస్సీలు గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతపూర్ గ్రామంలో ఓటర్ జాబితా ప్రకారంగా 400 మంది ఎస్సీలు జనాభా ప్రాతిపదికన 500 నుండి 600 మందికి 100 కుటుంబాలు ఉండగా ఓటరు జాబితాలో మాత్రం 17 మందిని చూయించటంతో గంధూర గోళానికి గురి ఆరు గత ఐదు సంవత్సరాల క్రితం ఇదే తరహాలో రిజర్వేషన్ లేకపోవడంతో ఎస్సీలకు అన్యాయం జరిగిందని కొట్లాడితే మూడు వార్డ్ నెంబర్లు వారు 2025 సంవత్సరంలో ఒక్క వార్డ్ నెంబర్ లేకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం చెందారు నేడు జిల్లా కలెక్టర్ ఎలక్షన్ కమిషనర్ కు కలవాలని నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సమ్మప్ప మేతరి రాములు, మేటర్ గ్రామ పెద్దలు సమ్మప్ప మేతరి రాములు, మేతారీ నర్సింలు మ్యాతరి వెంకటేష్, మ్యాతరి మల్లప్ప, మ్యాథరి బీరప్ప, మ్యాత రి నరసప్ప, కొన్నింటి మైసప్ప, శ్రీనివాస్,నడిమింటి వెంకటేష్, నడిమింటి బాలప్ప, మ్యాతారి అంతప్ప, మ్యాతారి వెంకప్ప, మ్యాతారి దేవప్ప,నడిమింటి లక్ష్మి ప్ప, మైసప్ప, యువకులు కొంటినందు కుమార్, కొన్నింటి శ్రీకాంత్, సురేష్, రాములు, పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న సీఎం రిలీఫ్ పండ్ నిధులు...

**● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి**

**తాండూరు ,మేజర్ న్యూస్ (అక్టోబర్ 26):** పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ పండ్ నిధులు ఎంతగానో ఉపయోగం పడుతున్నాయి అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్ద పెద్ద అస్పత్రులల్లో కూడా చికిత్సలు పొందిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు.తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నాడు హైదరాబాద్ నగరంలోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న యాలాల మండలం పగిద్యాల గ్రామానికి చెందిన అరుణకు రెండు లక్షలు, పెద్దేముల్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన లలిత కు రెండు లక్షల ఇరవై ఐదు వేలు, మరో కొందరికి ఎల్ఓసిలు మంజూరు చేసి వారి వారికి అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు దార సింగ్, బాల్ రెడ్డి, లొంకా నర్సిములు, మల్లేశం, తదితరులు ఉన్నారు.



**ఎల్ఓసిలు ఇస్తున్న ఎమ్మెల్యే బుయ్యని.**

# మాన్ కీ బాత్ మండల కన్వీనర్‌గా కొండ ఆంజనేయులు

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26)** కుల్కచర్ల మండల మాన్ కీ బాత్ కన్వీనర్ చేల్లాపూర్ గ్రామానికి చెందిన కొండ ఆంజనేయులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా బిజెపి కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ఇంటింటికి చేరవేయాలి అన్నారు. అనంతరం కొండ ఆంజనేయులు మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే మాన్ కి బాత్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామాలలో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దిశా అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల ఎన్నికల కో కన్వీనర్ మల్లేష్, అన్నసారం శ్రీశైలం, నీరటి అంజిలయ్య, బురకొండ అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.





**కొండ ఆంజనేయులును సన్మానిస్తున్న బిజెపి నాయకులు**

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకువెళ్లాలి

**బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు**

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26):** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకువెళ్లాలని బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోనీ మాన్ కీ బాత్ మండల కన్వీనర్ కొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ చంద్రలింగం నివాసంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 127వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు సుంకరి వినోద్, మండల ఎన్నికల కో కన్వీనర్ గాదె మల్లేష్, అన్నసారం శ్రీశైలం, నీరటి అంజిలయ్య, బురకొండ అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.



**మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు**

# రక్తదానం వేరొకరికి ప్రాణదానం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్, 26):** రక్తదానం వేరొకరికి ప్రాణదానమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్ కేసర్ లోని సెయింట్ ఆంథోనీ స్కూల్ లో మెల్విన్స్ ఫిట్నెస్ స్టూడియో సెయింట్ ఆంటోనీ షేర్ అండ్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ రక్తదానం మహాదానమని,తలసేమియా, క్యాన్సర్, అత్యవసర రోగులకు రక్తం అవసరం ఉంటుందని, రక్తదానం చేయడం ఒక గొప్ప సామాజిక సేవా కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ జాంగిర్,సెయింట్ ఆంథోనీస్ హై స్కూల్ అధ్యక్షుడు జార్జ్ క్విల్డన్, కరస్పాండెంట్ క్రిస్టినా క్విల్డన్,మెల్విన్ ఫిట్‌నెస్ స్టూడియోమిస్టర్ మెల్విన్ క్విల్డన్,సెయింట్ ఆంథోనీస్ షేర్ అండ్ కేర్ ఫౌండేషన్ మార్టినా క్విల్డన్ తదితరులు పాల్గొన్నారు.



## శుభకార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26)ః దోమ గ్రామానికి చెందిన చాకలి వెంకటయ్య కూతురు పుష్పఅలంకరణ వేడుకల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసీఎస్ చేర్మెన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి మల్లేషం,మాజీ కో అప్షన్ సభ్యులుఖాజాపాషా, నాయకులు, కోసునం శ్రీనివాస్ రెడ్డి, మైనొద్దీన్, రవీందర్,కమ్మరి శేఖర్,రిపోర్టార్ శివభాస్కర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న అయినాపూర్ గ్రామ ప్రజా సేవకుడు భాస్కర్ గౌడ్



**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26)**ః దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెంధిన గార్లపల్లి భీమయ్య కుమార్తె వివాహం కొడంగల్ గ్రామంలో జరిగింది. ఈ వివాహానికి అయినాపూర్ గ్రామ ప్రజా సేవకుడు భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, శేషమ్మొల్ల వెంకటయ్య, నర్సప్పొల్ల అంజిలయ్య,ఎర్ర రాములు, ఏర్పుల నర్సిములు,గుడ్ల రాములు, పెంటయ్య,చాకలి గోపాల్, నల్ల రాజు,, పొట్ట అంజిలయ్య, గార్లపల్లి మల్లన్న, ఏర్పుల రాములు, పొట్టా వెంకట్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26)**ః దోమ మండలపరిధిలోని బస్‌పల్లి గ్రామానికి చెందిన బుచ్చి రెడ్డి మనుమణి తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి .దోమ మాజీ సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,దోమ మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం ,మాజీ ఎంపీటీసీ బొంపల్లి రాములు, శ్రీనివాస్, బి ఆర్ యస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కే.రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్(అక్టోబర్ 26)ః దోమ మండల పరిధిలోని రాకొండ తండా, బాసుపల్లి, కొత్తపల్లి గ్రామాల బీఆరెస్ నాయకుల కుటుంబ సభ్యుల వివాహలతో పాటు పరిగిలో బాష్పల్లీ వారి తోట్టల దోమలో స్వీట్ సిక్స్టీన్ కార్యక్రమాలకు దోమ మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డిలు హాజరు అయ్యి నూతన వదువరులను ఆశీర్వదించి చిన్నారులను దీవించారు.ఈ వివాహ ఇతర కార్యక్రమాల్లో పార్టీ నాయకులు కృష్ణ రెడ్డి,భగవంత రెడ్డి, జయప్ప, ఖాజా పాషా, మైను, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను పరిశీలించండి... సునితను ఆశీర్వదించండి

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. గత 10 యేండ్ల బీఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలు పరిచిన సంక్షేమ పథకాలు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను బేరీజు వేసుకోవాలని ఆ పార్టీ నేతలు మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు. నవంబర్ 11న నిర్వహించు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునితా గోపీనాథ్‌కు మద్దతుగా వారు ఆదివారం సాయంత్రం డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్, బంగారుమైసమ్మ తదితర బస్తీలలో ఇంటింటికి వెళ్ళి బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమం కోసం అమలు పరిచిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తు రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మాగంటి సునితను గెలిపిస్తే శాసనసభలో మీ కోసం పోరాడుతుందని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మహబూబ్ పాషా నరహరి 36వ వర్ధంతి వేడుకలు



**"పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం"**

**"పేదల కోసం పోరాడిన వీర విప్లవకారుడు"**

**"కమ్యూనిస్టు భావజాలాన్ని అణచలేరు.. ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుంది"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26):సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ఉద్యమ వీరుడు కామ్రేడ్ మహబూబ్ పాషా నరహరి 36వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలాపూర్ చౌరస్తాలో సిపిఎం బాలాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా నాయకులు గోరెంకల నర్సింహా ముఖ్య అతిథిగా హాజరై, పాషా నరహరి ఫోటోకు పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు.పేదల కోసం పోరాడిన వీర విప్లవకారుడు అని కొనియాడారు.ఈ సందర్భంగా గోరెంకల నర్సింహా మాట్లాడుతూ..కామ్రేడ్ పాషా నరహరి పేదల గుడిసె నుంచి విద్యార్థుల భవిష్యత్తు వరకు పోరాడిన నిజమైన కమ్యూనిస్ట్ యోధుడు. పేదలకు గూడు గుడ్డ అందాలని, విద్యార్థులకు ఇబ్రహీంపట్నంలో కళాశాలలు స్థాపించాలని చేసిన ఉద్యమాలు ఆయన సేవా భావానికి నిదర్శనం, అని అన్నారు.పేదలకు అండగా నిలిచేది ఎర్రజెండానే, పాషా నరహరి అనేక గ్రామాల్లో పేదలకు భూములు పంచి, జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీని బలపరిచారని తెలిపారు. కమ్యూనిస్ట్ భావజాలాన్ని అణచలేరు..ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుంది అన్నారు.పాషా నరహరి ని అతి కిరాతకంగా హత్య చేసినా ఆయన ఆత్మ, ఎర్రజెండా నేటికీ పేదల పక్షాన పోరాటాలు చేస్తూనే ఉన్నాయి. కాంగ్రెస్, బీజేపీ వంటి పార్టీలు అప్పట్లో కుట్రలు పన్నినా కమ్యూనిస్ట్ భావజాలాన్ని అణగదీయలేకపోయాయి, అని అన్నారు.ప్రస్తుతం కూడా బాలాపూర్ మండలంలో పేదల భూములు లాగుకునే ఘటనలు, ప్రజా సమస్యలు కనిపిస్తున్నాయని, వాటిపై సిపిఎం ఎర్రజెండా ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సుంకోజు యాదగిరి చారి, మండల నాయకులు ఎం. శేఖర్ యాదవ్, విజయ్ కుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలి

**-శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్**



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26) బీ అర్ ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సూచనల మేరకు శంషాబాద్ మండలం లోని గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం జరుగుతున్న గ్రామస్థాయి విస్తృత సమావేశాలలో భాగంగా పెద్దతూప్రా గ్రామంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీపీ శ్రీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ పాల్గోని మాట్లాడుతూ... చేతగాని కాంగ్రెస్ పాలనలో సామాన్య ప్రజలే కాకుండా అన్ని రంగాల ప్రజలు ఎంతో నష్టపోయారు రియల్ ఎస్టేట్ కుప్పకూలి పోయిందని రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని అన్నారు. వీటన్నిటిని అదిగ మించాలంటే అది బి.అర్.ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుంది దానికి గాను రాబోయే స్థానిక ఎన్నికలలో వార్డు స్థాయి నుండి జడ్పీటీసీ వరకు అనింటిని కైవసం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశానికి విశిష్ట అతిథులుగా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీష్, మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణగౌడ్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, మాజీ సర్పంచ్ బిక్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ బొగ్గుల లక్ష్మయ్య, వెంకటయ్య రాజు, మాజీ వార్డ్ సభ్యులు టి దాస్, గోవింద్, ప్యాక్స్ డైరెక్టర్లు డి. గౌతమ్, అంకం బాలయ్య రవి, కో-ఆప్షన్ డి. నరేష్, గ్రామ అధ్యక్షుడు మైల విద్యాచరణ్, ఉపాధ్యక్షుడు జె.రాజు, శ్రీనాథ్, సీనియర్ నాయకులు డి. అంజయ్య, కె. గోవింద్, కె. లక్ష్మణ్, ఎ. కుమార్, ఎం.డి. అజామ్, పి. జంగ య్య, డి. కుమార్, డి. నరసింహ, డి. శేఖర్, బి. ఆంజనేయులు, ఎన్. కృష్ణ, ఎన్. చెన్నకేశవ్, ఎన్. మహేష్, ఎం. రాములు,బి. విజయ్, కె. వెంకటేష్, కె. గణేష్, కె. శ్రీశైలం, ఎన్. అశోక్, బి. ప్రకాష్, కె. అరవింద్, ఎ. మహేందర్, ఎం. శివ, బి. నగేష్, ఎం. యాదయ్య, కె. సురేష్, డి. యాదయ్య, డి. చెన్నకేశవ్, డి. రాజు, కె. లక్ష్మణ్, అ కృష్ణ, బి. రవి, జి. సాయి, పి. హరీష్ రెడ్డి, షెలయ్య, ఎం. కరుణాకర్, ఎ. ప్రవీణ్, ఎ. శ్రీశైలం, ఎ. నరేష్, టి. కేశవ్, కె. బాలు, రంజా, సి. దాస్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ పై అవగాహన కార్యక్రమం

**- "సేవా స్ఫూర్తితో ముందడుగు వేసిన విద్యార్థులు"**

**- "హరిజన్వాడలో జి డి సి బడంగ్‌పేట్ ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంప్ రెండవ రోజు ఉత్సాహంగా..."**

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బడంగ్‌పేట్ లోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు 1, 2 ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ రెండవ రోజు కార్యక్రమాలు హరిజన్వాడ గ్రామంలో ఉత్సాహంగా కొనసాగాయి. ఈ క్యాంప్‌ను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎన్. జ్యోతి, డాక్టర్ సిహెచ్. వెంకట రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ చిగిరింత పారిజాత రెడ్డి, కోఆపరేటివ్ బ్యాంక్ పర్సనల్ ఇన్‌ఛార్జ్ చైర్మన్ బంగారు బాబు, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఆర్. సంతోష శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ లీడర్ పాల్గొన్నారు. జెండా ఎగురవేతతో రోజు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

స్వచ్ఛ భారత్.. సమాజ మార్పు వైపు అడుగు వేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ అభియాన్ పై దృష్టి సారించి, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు గ్రామంలోని వీధులు, పాఠశాలలు, ప్రజా ప్రాంగణాల్లో స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రత, పారిశుధ్యం మరియు సామాజిక బాధ్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.డాక్టర్ ఎన్. జ్యోతి వాలంటీర్లకు ఎన్ఎస్ఎస్ ప్రతిజ్ఞ చేయించి, "దేశ సేవే నిజమైన విద్యార్థి ధర్మం" అని ప్రేరణనిచ్చారు. డాక్టర్ సిహెచ్. వెంకట రెడ్డి మాట్లాడుతూ...స్వచ్ఛ గ్రామమే ఆరోగ్య తెలంగాణకు పునాది అని అన్నారు.

ఉపన్యాసాలు..సేవా స్ఫూర్తికి ప్రేరణ మధ్యాహ్నం అనంతరం రిటైర్డ్ తెలుగు లెక్చరర్ డాక్టర్ చందుజీ ప్రధాన అతిథిగా విద్యార్థులను ఉద్దేశించి ఎన్ఎస్ఎస్






ప్రాముఖ్యత, సమాజ నిర్మాణంలో యువత పాత్రపై విలువైన ఉపన్యాసం ఇచ్చారు.గ్రామస్తుల స్పందన అభినందనీయం స్వచ్ఛంద సేవకులు గ్రామ ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి, వ్యర్థాల విభజన, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత హైజీన్ ప్రాముఖ్యతపై వివరించారు.గ్రామస్థులు ఈ కార్యక్రమానికి సానుకూలంగా స్పందించి, సహకారం అందించారు.హరిజన్వాడలో విద్యార్థుల సేవా స్ఫూర్తి గ్రామ ప్రజల్లో స్ఫూర్తి నింపింది, అని స్థానికులు అభినందించారు.

# సమాజ సేవలో విద్యార్థుల పాత్ర ప్రశంసనీయం



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ అంబేద్కర్ నగర్ మండల పరిషత్ పాఠశాలలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బడంగ్‌పేట్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ( ఎన్ ఎస్ ఎస్ ) ప్రత్యేక శిబిరం నిర్వహించారు.

**- "సేవా కార్యక్రమాల్లో విద్యార్థుల పాల్గొనడం స్ఫూర్తిదాయకం.. మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి"**

**- "నాదర్‌గుల్ అంబేద్కర్ నగర్‌లో జిడిసి బడంగ్‌పేట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంప్"**

ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమాజ సేవలో విద్యార్థుల పాత్ర ప్రశంసనీయం, అని అన్నారు.ఈ సందర్భంగా పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా స్ఫూర్తిదాయకం. విద్యార్థి దశలోనే సామాజిక బాధ్యతను నేర్చుకుంటే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా అవతరిస్తారు, అని అన్నారు.అలాగే, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవా, సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయి. స్వచ్ఛ భారత్ డ్రైవ్, చెట్ల పంపకం, ఆరోగ్య అవగాహన ర్యాలీలు, ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలపై చైతన్యం కల్పించడం ద్వారా సమాజ మార్పుకు విద్యార్థులు దోహదపడుతున్నారు,అని పేర్కొన్నారు.

స్వచ్ఛ భారత్ డ్రైవ్, చెట్ల పంపకం.. ప్రజల్లో చైతన్యం ఉంటుందన్నారు.

ఈ ప్రత్యేక క్యాంపులో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విభాగాలుగా ఏర్పడి స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, చెట్ల పంపకం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వారంరోజుల పాటు గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ ఎం. జ్యోతి, డాక్టర్ సి.ఎస్. వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బ్యాంకు చైర్మన్ బంగారి బాబు, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, వల్లపు సుభాన్ యాదవ్, బంగారి అశోక్, డాక్టర్ ఎం. జ్యోతి, డాక్టర్ సి.ఎస్. వెంకట్ రెడ్డి, శివ, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.